2021 - 22

Sign




## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు



రామప్ప దేవాలయం వద్ద విద్యార్థులు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థులు తమ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయం, లక్కవరం చెరువులను సందర్శించారు. కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు దేవేందర్ నీటిలో పెరిగే వివిధ రకాల శైవలాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం రామప్ప దేవాలయాన్ని సందర్శించి కాకతీయుల కాలంలో దేవాలయం నిర్మాణంలో ఉపయోగించిన సాండ్ బాక్స్ టెక్నాలజీ గురించి రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కృష్ణవేణి విద్యార్థులకు వివరించారు.

## డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**కాగజ్‌నగర్, న్యూస్‌టుడే:** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటనలో భాగంగా పలు ఆలయాలను సందర్శించారు. ములుగు జిల్లాలోని రామప్ప ఆలయం, లక్నవరం చెరువును సందర్శించారు. కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు దేవేందర్ ఆ ప్రాంతంలోని నీటిలో పెరిగే వివిధ రకాల శైవలాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం ప్రత్యేకతలు వివరించారు. ఆలయం నిర్మాణంలో వినియోగించిన సాండ్ బాక్స్ టెక్నాలజీ తదితర వాటిపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఎస్సి విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయం మరియు లక్నవరం చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకుడు వి. దేవేందర్ నీటిలో పెరిగే వివిధ రకాల శైవలాల గురించి విద్యార్థులకు వివరించారు. జీవ వైవిధ్యం మరియు అంతరించిపోతున్న శేవ్ మొక్కల గురించి అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం రామప్ప దేవాలయము సందర్శించి కాకతీయులు కాలంలో దేవాలయం నిర్మాణంలో ఉపయోగించిన సాండ్ బాక్స్ టెక్నాలజి గురించి రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఆర్. కృష్ణవేణి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు.



# Field trip



The Government Degree college, kagaznagar Botany Department has taken the students to botanical tour on 17th June 2022 to Laknavaram and Ramappa. The students get exposed to plant kingdom. The students get practical knowledge about different varieties of Algal. Plants and different species of plants like herbs. shrubs, climbers and trees. Students get knowledge about climatic conditions which suits the growth of different species of plant, trees and crops. Around 19 Students both day scholars and hostellers were taken. Surrounding villages are well known for cultivation of Paddy. cotton and maize.

students have collected few families like Amaranthaceae, Asteraceae, Euphorbiaceae, Caesalpinaceae, lamiaceae, Fabaceae, malvaceae, rubiaceae cucurbitaceae for herbarium preparation.

Head of the department

Lecturer in Botany
PRINCIPAL (FAC)
Govt. Degree College
Kaghaznagar-504296
Dist:Kumuram Bheem Asifabad

Lecturer in Botany
Govt. Degree College
Kaghaznagar

Principal.

PRINCIPAL (FAC)
Govt. Degree College
Kaghaznagar-504296
Dist:Kumuram Bheem Asifabad